జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 23 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 5



## టూరిజం హబ్ గా బెండలపాడు గుర్తింపు పొందాలి: కలెక్టర్

### వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలి



**చంద్రుగొండ, నవంబర్ 22 (ప్రజా జ్యోతి):** మనం తయారు చేసే వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందాలని అందుకు అనుకూలంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండలం బెండలపాడు బ్యాంబు క్లస్టర్ను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రకృతి ఎన్విరాన్మెంట్ సీఈవో జైశ్రీ వెదురు ఉత్పత్తులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందటానికి తగు మిషనరీ తోపాటు తయారీదారులు నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు

మిగతా 2 లో...

# పల్లెపోరులో... గెలిచేదెవరు... నిలిచేదెవరు...




2 లో..

**బీఆర్ఎస్ కు సవాల్ గా మారనున్న స్థానిక ఎన్నికలు**


**భారీ చేరికలతో ముందడుగులు వేస్తున్న ఎర్రజెండా**

**వలసదారులతో చతికలపడుతున్న అధికార కాంగ్రెస్**

జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ బలహీన పడడం, ఒక్క సీటుతో ఎర్రజెండాకు పూర్వ వైభవం సంతరించడం, కాంగ్రెస్ పార్టీ వలస దారులతో సతమతమవడంతో రాబోయే పల్లె పోరులో గెలిచెదెవరో... నిలిచేదెవరో.. నని ప్రజలు బహిరంగ చర్చించుకుంటున్నారు. జనవరిలో జరగనున్న ఈ స్థానిక ఎన్నికలకు అన్ని పార్టీలు తమ తమ బలాలు చూపించేందుకు సిద్ధమవుతున్నాయి. జిల్లాలోని నాయకులు ముందస్తుగానే అనేక గారడీలు చేస్తున్నప్పటికీ ఈసారి ఎన్నికలు మాత్రం అన్ని పార్టీలకు గట్టి సవాల్ గా మారనుంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి





## నెత్తురోడుతున్న బస్తర్

**మావోయిస్టులకు పోలీస్ కేంద్ర బలగాలకు మధ్య భీకర పోరు**

**పదిమంది మావోయిస్టుల మృతి**

**బస్తర్ డివిజన్ అడవుల్లో జల్లెడ పడుతున్న కేంద్ర పోలీస్ బలగాలు**

**నక్సలిజం పట్ల జీరో టోలరెన్స్ విధానమే మా ప్రభుత్వ ధ్యేయం : సీఎం విష్ణుదేవ్ సాయి**



**చర్ల, నవంబర్ 22 (ప్రజాజ్యోతి )** బస్తర్ డివిజన్ లోని సుక్మా జిల్లాలో సైనికులు, మావోయిస్టుల మధ్య భారీ ఎన్ కౌంటర్ జరుగుతోంది. కొంటాలోని కిష్టారం ఏరియా కమిటీ భెజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొరాజు గూడెం, దంతపురం , నాగారం, బండారు పదర, గ్రామాల అటవీ కొండల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న డి.ఆర్.జి, సి ఆర్ పి ఎఫ్ కేంద్ర సెర్చ్ ఆపరేషన్ చేస్తుండగా మావోయిస్టులు తారసపడడంతో వారిపై కాల్పులు జరపగా పదిమంది మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజి సుందర్ రాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒడిశా మీదుగా ఛత్తీస్ గఢ్ కు మావోయిస్టులు చేరుకున్నట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు భెజ్జీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ కౌంటర్ జరిపినట్లు, ఎన్ కౌంటర్ ను సుక్మా ఎస్పీ

మిగతా 2 లో...

## ఆశ్రమ, గురుకులాల్లో 100శాతం ఫలితాలకు కృషిచేయాలి. -ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, నవంబర్ 22 (ప్రజాజ్యోతి ):** గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, వసతిగృహాల్లో పనిచేస్తున్న హెచ్ఎంలు, వార్డెన్లు, ప్రిన్సిపాల్స్, సబ్జెక్టు టీచర్లు, ఫ్యాకల్టీలు కలిసికట్టుగా ఉండి విద్యార్థులు 100శాతం ఫలితాలకు కృషిచేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో ఆయన వారితో ప్రత్యేకంగా సమావేశమై పలు సలహాలు, సూచనలు అందించారు. గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో చదివే విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు మెనూ ప్రకారం తాజా కూరగాయలతో సమయానుకూలంగా భోజన సౌకర్యం కల్పించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ఆహారపదార్థాలను హెచ్ఎం, ఉపాధ్యాయులు తనిఖీ చేసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. నాసిరకం ఆహారం సరఫరా చేయడం వల్ల కొన్ని జిల్లాల్లో ఇప్పటికే విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఆ పరిణామాలు ఇక్కడ చోటుచేసుకోకుండా నాణ్యమైన ఆహారం కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలు బయటకు వెళ్లకుండా బాధ్యతగా వ్యవహరించాలని, వసతిగృహాలు, ఆశ్రమ, గురుకులాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. ఇకపై టీచర్లకు డిప్యూటేషన్లు, బదిలీలు కోరుకున్న చోట ఉండవని, ఈ నాలుగు నెలలు పిల్లల చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఎస్సీఆర్పీలు జీపీఎస్ పాఠశాలల పర్యవేక్షణ పకడ్బందీగా చేయాలని, ఏటీడీవోలు తప్పనిసరిగా మానిటరింగ్ చేయాలని, డిసెంబర్ మొదటివారంలో యూనిట్ ఆఫీసర్లకు కూడా తప్పనిసరిగా పాఠశాలలపై మానిటరింగ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీడీ మణెమ్మ, ఆర్సీవో నాగార్జునరావు, డీఎంజీసీ సమ్మయ్య, ఏసీఎంవో రమణయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నారు..
# అప్రమత్తంగా ఉండండి

**పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి**

**విధుల్లో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి..**

**రోహిత్ రాజ్ ఐపీఎస్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ**



**అశ్వారావు పేట, నవంబర్ 22, (ప్రజాజ్యోతి ):** అశ్వారావు పేట రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న పోలీస్ స్టేషన్ అని, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణాను సమర్ధంగా అరికట్టాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

మిగతా 2 లో...

# పల్లె పోరులో ...
# గెలిచేదెవరు.. నిలిచేదెవరు..

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (ప్రజాజ్యోతి ):**

ఇప్పటినుండే పలు పార్టీ నేతలు తమ వ్యూహాత్మక చర్యలకు పదును పెడుతూ గెలుపు గుర్రాలను వెతికే పనిలో పడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికలలో జిల్లా నుండి మూడు అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకోగా.. కొత్తగూడెం లో కమ్యూనిస్టు, భద్రాచలం బీఆర్ఎస్ చేజిక్కించుకున్నాయి. కొంత కాలానికే భద్రాచలం అభ్యర్థి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ కి గట్టి ఎదురు దెబ్బ తగిలినట్లుగా కనిపిస్తుంది.

**బలహీనంగా బి ఆర్ ఎస్....**

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూసిన బిఆర్ఎస్ జిల్లాలోను బలహీన పడుతుంది. ఈ పార్టీ గుర్తుతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే అభ్యర్థి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో గులాబి జెండా పరిస్థితి మరింత ధీనంగా మారింది. గత పదేళ్ళలో ఈ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు జిల్లాలో కోకొల్లలుగా ఉన్న.. వాటి తాలుకు ప్రయోజనాలు మాత్రం పార్టీకి దక్కలేదు. జిల్లాలో ప్రాతినిథ్యం వహిస్తున్న నాయకుల ఒంటెద్దు పోకడలే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తుంది. దీంతోపాటు గత ఎన్నికలలో పొంగులేటి ప్రభావం ఎక్కువగా జిల్లా ప్రజలపై ఉండడంతో ఈ పార్టీ ఉనికి ప్రశ్నార్థకమైంది. ప్రస్తుతానికి జిల్లాస్థాయిలో సరైన నాయకత్వం లేకపోవడంతో పార్టీ ఉనికికి ముప్పు వాటిలనుంది. జిల్లాలోని మిగిలిన నాయకులు సైతం ఎక్కడికక్కడ ప్రజల నుండి మద్దతు కూడగట్టుకోవడంలో విఫలమవుతున్నారు. దీంతో బీఆర్ఎస్ చోట మోట నాయకులు , కార్యకర్తలు వలస బాట పట్టడం కనిపిస్తూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో పాటు పొంగులేటి లాంటి బలమైన నేత ప్రభావం ప్రజలపై ఉండడంతో ఈ ఎన్నికలు బిఆర్ఎస్ కు బలహీనమైన అడుగుల వైపు నడిపిస్తుంది. అయితే పల్లె ప్రాంతాలలో బీఆర్ఎస్ కు ఇంకా గట్టి పట్టి ఉందని అధిష్టానం నమ్ముతుంది. దీంతోపాటు రైతు రుణమాఫీ, రైతుబంధు, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలో విఫలమవుతుందని.. గులాబీ నాయకులు పల్లె ప్రజలను వివరించడంలో మాత్రం సఫలీకృతమయ్యారు. ఈ ఒక్క అంశమే జిల్లాలో బలహీనపడ్డ బీఆర్ఎస్ కు పల్లె ఎన్నికలలో ఊరట కలిగించే అంశంగా ఉంది.

**చేరికలతో ఎర్రజెండా ముందడుగు...**

కాంగ్రెస్ పార్టీ పొత్తుతో కొత్తగూడెం అసెంబ్లీ స్థానం కైవసం చేసుకున్న సిపిఐ పార్టీ నేడు జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండాను రెపరెపలాడిస్తుంది. గత కొంతకాలంగా ఉనికి కోల్పోయిన కమ్యునిస్టులు ఒకే ఒక్క గెలుపుతో పూర్వ వైభవాన్ని సంతరించుకున్నారు. దీంతో రాబోయే పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ తన సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నట్లు కనబడుతుంది. ఇప్పటికే కొత్తగూడెం నియోజకవర్గంలోనీ ప్రతి గ్రామంలో తమ జెండాను పాతే పనిలో కూనంనేని వర్గం అహర్నిశలు శ్రమిస్తుంది. పక్కా ప్రణాళికతో , ప్రతీ పంచాయతీలో గెలుపు గుర్రాలను అన్వేషిస్తూ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దీంతోపాటు జిల్లా వ్యాప్తంగా అనునిత్యం చేరికాలతో ఎర్రజెండా మరింత మెరుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఆయా నాయకులను అలర్ట్ చేస్తూ.. అలకలకు తావివ్వకుండా అందరి మద్దతును కూడగట్టుకుంటుంది. ఎప్పటికప్పుడు పలుమార్లు చర్చలు జరుపుతూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతోంది. దీంతో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ సీట్లను తమ ఖాతాలో వేసుకునేందుకు ఎర్రదళం ఉవ్విళ్ళూరుతోంది. అయితే ఈ పేద పార్టీకి తమ ప్రయత్నాలు ఎంతవరకూ సఫలీకృతాన్నిస్తాయే తెలియాల్సి ఉంది.

**వలసదారులతో తికమక పడుతున్న కాంగ్రెస్...**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కొంతమంది ముఖ్య నేతలు వలస బాట పడుతూ ఈ పార్టీని తికమక పరుస్తున్నారు. గతంలో బిఆర్ఎస్, బిజెపి, కమ్యునిస్టులుగా ఉన్న చాలా మంది నాయకులు అధికార పార్టీ..అధికారం వ్యామోహంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. హస్తం సైతం మరింత బలోపేతం కోసం వలస నేతలను తన పిడికిలిలో చేర్చుకుంటుంది. అయితే ఈ చేరికలతో కాంగ్రెస్ హస్తం గాయాల పాలవుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ చేరికలతో పార్టీలో మొదటి నుండి కష్టపడ్డ వారికి అవమానం జరిగిందన్న అభిప్రాయం కూడా వినబడుతుంది. ఇప్పటికే పార్టీ మారి వలసదారులుగా వచ్చిన కొందరు జిల్లాలో గ్రూపులుగా ఏర్పడి హడావుడి చేయడంతో పార్టీలో విభేదాలు వచ్చినట్లుగా కనిపిస్తుంది. కాకపోతే జిల్లాలో పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలకు ఆయా ప్రాంతాలలో గట్టిపట్టు ఉండడం కలిసి వచ్చే అంశంగా ఉంది. దీనికి తోడు గ్రామీణ ప్రాంతాలలో పొంగులేటి ప్రభావం ఎక్కువగా ఉండడం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉమ్మడి జిల్లా వాసులే కావడం కాంగ్రెస్ పార్టీకి ఊరటనిచ్చే అంశంగా మారింది. అయితే ఈ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి , ప్రతిపక్ష పార్టీ పోటీల కంటే సొంత పార్టీ నేతల అలకలకు స్వస్తి పలికడమే అదిష్టానానికి సవాల్ గా ఉండబోతోంది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు నాలుగు గ్రూప్ లుగా ఏర్పడి ఎవరికి వారే.. యమునా తీరే.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జనవరిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా అడుగులు వేస్తుందో లేక పార్టీ శ్రేణుల్లో అలకలకు చతికలపడుతుందో తెలియాల్సివుంది. ఏది ఏమైనా గతానికి భిన్నంగా ఉన్న ఈ ఎన్నికలలో పంచాయతీ వాసులు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాలి మరి..

## మాజీ మంత్రులను కలిసిన దిండిగల





**ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**

ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్ లను శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇంట్లో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల బొకేలను అందజేశారు. జిల్లాలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు, జిల్లాలో పలు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. రాబోయే రోజుల్లో పార్టీ నిర్వహించే కార్యక్రమాలలో సమిష్టిగా పని చేసి ప్రతిపక్ష పార్టీగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించినట్లు దిండిగల తెలిపారు.

## మాల జన సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఝూల్కరి బాయ్ జయంతి వేడుకలు



**అశ్వాపురం, నవంబర్ 22 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలో మాల జన సమితి ఆధ్వర్యంలో ఝూల్కరి బాయ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఝూల్కరి బాయ్ నవంబర్ 22 1830 న జన్మిచారు ఈమె భారతీయ మహిళా సైనికురాలు 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ లక్షి బాయ్ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది లక్ష్మీబాయ్ సైన్యంలో మహిళా విభాగం లో ప్రముఖ పాత్ర పోషించింది ఈమె దళిత బహుజన భూమిపుత్రిక ఝూల్కరి బాయ్ కే లభించింది అందుకే ఆమెను స్మరించుకుంటూ ఆమె జయంతి వేడుకలు మాల జన సమితి అశ్వాపురం మండల కేంద్రంలోఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షులు చెట్టి సురేష్ బత్తుల కిరణ్ మండల యూత్ అధ్యక్షుడు చెట్టి మనోజ్ కుమార్ సురేష్ ధ్రువ కుమార్ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**కొత్తగూడెం సింగరేణి / 22 నవంబర్ (ప్రజాజ్యోతి ):**



సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో అన్ని ఏరియాలలో ఉన్న సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాటు పరిసర ప్రాంత వాసుల ఆరోగ్య సౌకర్యార్థం ఆయుర్వేద వైద్య వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కొత్తగూడెం జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు తెలిపారు. శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ "మాత రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద" హైదరాబాద్ వారి సౌజన్యంతో కొత్తగూడెం ఏరియాలో ఉచిత ఆయుర్వేద శిబిరాన్ని ఈ నెల 23వ తేదీన ఉదయం: 9.30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు రుద్రంపూర్ సేవా సెంటర్ లో నిర్వహించబడునని పేర్కొన్నారు . హైదరాబాదుకు చెందిన డాక్టర్ విశ్వనాథ మహర్షి ఫోన్ నెంబర్ 9849 574706 చే ఈ మెడికల్ క్యాంపు నిర్వహించబడనని డాక్టర్ ఉచిత వైద్య పరీక్ష నిర్వహించి తగిన మందులను ఎటువంటి లాభపక్ష లేకుండా తగు మూల్యం తో ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. డెంగ్యూ, వైరల్, ఫీవర్, బిపి, మధుమేహం, చర్మవ్యాధులు, క్యాన్సర్, ఎయిడ్స్, దీర్ఘకాలిక వ్యాధులన్నిటి నుండి ఎలా కాపాడుకోవాలో పాటించవలసిన పద్ధతులు సూచనలు, సలహాలు ఇస్తారని చెప్పారు . కావున కొత్తగూడెం పరిసర ప్రజలు కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఈ ఉచిత ఆయుర్వేద శిబిరంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .

## రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నారు.. అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి...)

అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ ను, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సందర్శించి స్టేషన్ పరిసరాలను, సిబ్బంది క్వార్టర్స్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో కేసులు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని సందేహాలు ఏమైనా ఉంటే ఉన్నతాధికారుల సలహాలతో అవసరమైతే న్యాయాధికారులతో సంప్రదిస్తూ సమన్వయంతో పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు. కోడిపందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలని, చట్ట పరంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ,విధులు పరంగా ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగరాజు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్ఐలు యాయతి రాజు, శివరామకృష్ణ, దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## టూరిజం హబ్ గా బెండలపాడు గుర్తింపు పొందాలి: కలెక్టర్ జితేష్ వి పాటిల్

(మొదటి పేజీ తరువాయి...)

తెలిపారు. బెండలపాడు బాంబు క్లస్టర్ లో వెదురు ఉత్పత్తుల తయారీకి మిషనరీ తో పాటు మూడు బిల్డింగ్స్ మ్యాచింగ్ గ్రాంటుకు కృషిచేయాలి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి రా మెటీరియల్ కు ఆప్షన్ లేకుండా ఇచ్చే విధంగా రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడుతానన్నారు. వెదురు ఉత్పత్తులతో స్టాల్స్ పెట్టాలని ప్రధానంగా దేవాలయాల వద్ద ఏర్పాటు చేయడం ద్వారా బెండలపాడుకు గుర్తింపు లభిస్తుందన్నారు. భద్రాచలం టెంపుల్ కి వెళ్లిన వారు బెండలపాడు లోని బాంబు క్లస్టర్ను సందర్శించేలా వివిధ రకాల ఉత్పత్తులను మన్నికతో తయారు చేసే విధంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. మత్స్యకారులకు అవసరమయ్యే పడవలు సైతం 20వేల రూపాయలకే ఇవ్వటం ద్వారా మన దగ్గర నుంచి మార్కెటింగ్ చేయవచ్చని తెలిపారు. వాటితో పాటు వ్యవసాయ పరికరాల తయారీ ఇంటీరియర్ డిజైనింగ్ ఫుడ్ కోర్టు ఏర్పాటుకు మహిళా సమాఖ్యలు కొత్త ఆలోచనలతో వస్తువులు తయారు చేసి గుర్తింపు పొందాలన్నారు. కొత్తగూడెం కలెక్టరేట్ ని బాంబు ప్రొడక్ట్స్ తో ఆకర్షణీయంగా మరలచటానికి ప్రోత్సాహం ఇస్తానని తెలిపారు. పోల్ట్రీ షర్ట్స్ వెదురుతో తయారు చేయాలని అప్పుడే టూరిజం హబ్ గా మారి మన వస్తువులు ప్రదర్శించి వాటిని మార్కెటింగ్ చేయవచ్చన్నారు. దీనికి సంబంధించి ఐదు రోజుల్లో ప్రపోజల్సు పంపాలని అధికారులని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బ్యాంబు అకాడమీ హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీధర్, ప్రెసిడెంట్ శ్రావణ్, తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్, దారం గోవిందరెడ్డి, భోజ్యానాయక్, బొర్రా సురేష్ ,ఉప్పతల ఏడుకొండలు ,వీసం రాములు, సైదులు ,మల్లం కృష్ణయ్య ,రాజేష్ ,బోడా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నెత్తురోడుతున్న బస్తర్

(మొదటి పేజీ తరువాయి...)

కిరణ్ చవాన్ ధృవీకరించారు. సుక్మా జిల్లా కొంటా, కిస్టారం ఏరియా కమిటీకి చెందిన మావోయిస్టు సభ్యుల గురించి సమాచారం అందిందని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ సమాచారం మేరకు డిఆర్ జి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కు పంపినట్లు , భెజ్జి అడవుల్లో శుక్రవారం ఉదయం 6 గంటలకు డిఆర్ జి సైనికులు, మావోయిస్టుల మధ్య ఎన్ కౌంటర్ ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు.

**10 మంది నక్సలైట్ల మృతదేహాలు స్వాధీనం:**

ఎన్ కౌంటర్ లో ఇప్పటివరకు 10 మంది నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఇన్సాస్ , ఏకే –47, ఎస్ ఎల్ ఆర్ మరియు అనేక ఇతర ఆయుధాలను భారీగా స్వాధీనం చేసుకున్నట్లు, ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు .

**సైనికులను అభినందించిన సీఎం**

సుకుమా జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్ వార్త తెలుసుకున్న చతిస్గడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి సైనికులను అభినందిస్తూ, నక్సలిజం పట్ల జీరో టోలరెన్స్ విధానానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, బస్తర్ లో శాంతి, అభివృద్ధి, ప్రగతి జరిగేలా ప్రభుత్వం పని చేస్తుందని, నక్సలైట్ల నిర్మూలన ఖాయమని, ఆయన అన్నారు. అంతేకాకుండా భద్రత బలగాల ధైర్యం, అంకితభావాన్ని ఆయన కొనియాడారు.

# భద్రాద్రి రామయ్యకు స్వర్ణ కవచాలంకరణ




భద్రాచలం టౌన్, నవంబర్ 22 (ప్రజా జ్యోతి )

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం స్వర్ణకవచాలంకరణ స్వరూపుడిగా దర్శనం ఇచ్చారు . ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన, సేవాకాలం, అభిషేకం, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం యొక్క అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రోజు కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేస్తున్నటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం బ్రహ్మశ్రీ సన్యాసి శర్మ గారిచే కార్తీక పురాణం ప్రవచనం తదుపరి లలితా సహస్రనామ పారాయణం, భద్రాచల వాస్తవ్యులు శ్రీమతి అల్లం రమాదేవి చే భక్తి సంగీత కార్యక్రమం తదనంతరం అభినవ కూచిపూడి నాట్య నిలయం వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించారు

# ప్రజా సమస్యలపై పోరాడి తీరుతాం : సిపిఎం

★చర్లలో డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలి.

★తాలు పేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం పూర్తి చేయాలి.

★పట్టాలిచ్చిన పోడు భూములకు విద్యుత్తు, వ్యవసాయ బోరులు మంజూరు చేయాలి.

కోరెగడ్డ భూ నిర్వాసితులకు ప్రభుత్వం తగు న్యాయం చేయాలి. : సిపిఎం మండల 9వ మహాసభ లో వక్తల డిమాండ్.



చర్ల నవంబర్ 22. (ప్రజా జ్యోతి )

పేద ప్రజల కోసం, ప్రజా సమస్యలపై పోరాటానికి సిపిఎం ఎప్పుడూ ముందుండి ప్రజలను ఎప్పటికప్పుడు సమాయత్తం చేస్తామని ప్రజలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు.సిపిఎం చర్ల మండల తొమ్మిదవ మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో అమరజీవి సీతారాం ఏచూరి నగర్ కుంజా చిన్నక్క ప్రాంగణంలో జరిగిన ఈ మహాసభ పార్టీ మండల కమిటీ సభ్యులు కారం నరేష్ పి సమ్మక్క, అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి అన్నవరపు కనకయ్య పలు ప్రజా సమస్యలపై మాట్లాడుతూ సీతమ్మసాగర్ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులు అవుతున్న నిరుపేద రైతులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకుండా వేలాది మంది పేద కుటుంబాలను సీతమ్మసాగర్ లో ముంచటం అన్యాయమని వారు కోల్పోతున్న లంక భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తాలిపేరు ప్రాజెక్టు అదనపు గేట్ల నిర్మాణం మూలన పడిపోయిందని దాని కోసం నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని, ప్రాజెక్టును ఆధునికరించాలని, చర్ల మండలానికి సాగునీటి వనరులు కల్పించే వద్దిపేట చెక్‌డాం నిర్మాణానికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గోదావరి ముంపు గ్రామాల ప్రజలకు మేరక ప్రాంతంలో ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరాటాల ఫలితంగానే మూడు గ్రామాలకు సంబంధించిన గోదావరి ముంపు బాధితులకు ఇళ్ల స్థలాలు వచ్చాయని, మండల అభివృద్ధి కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలను బలపరచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12,500 కూలి బందు పథకాన్ని మహిళలకు ప్రకటించిన 2500 ఆర్థిక సహాయం పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పట్టాలు పొందిన పోడు సాగుదారులకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయాన్ని, కల్పించి వ్యవసాయ బోర్లను మంజూరు చేయాలని మండలంలో వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చర్ల మండల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం నిర్వహిస్తున్న పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మహాసభ సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి శ్రీనివాస కళ్యాణ మండపం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. . మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన పార్టీ నాయకులు కార్యకర్తలకు, అభ్యుదయ వాదులకు మహాసభ సంతాపాన్ని ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటించింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మచారి జిల్లా కమిటీ సభ్యులు గడ్డం స్వామి మండల కార్యదర్శి మచ్చా రామారావు , మండల కమిటీ సభ్యులు తాటి నాగమణి రాధాకుమారి, దొడ్డి హరినాధ వర్మ, పా మర్ బాలాజీ ,బందెల చంటి పార్టీ నాయకులు నవీన్ వరలక్ష్మి ,షారోని, నాగేశ్వరరావు ,కాంతయ్య రాంబాబు, శ్యామల చంద్రం. నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి



★ సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకుల డిమాండ్

టేకులపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:

టేకులపల్లి మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయము నందు జరిగిన సమావేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుంచి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చ్ పలు మల్టీ నేషనల్ కార్పొరేట్ల తో వ్యవసాయ పరిశోధనాల కుదుర్చుకుందన్నారు అని ఆరోపించారు.ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ వంటి కార్పొరేట్ కంపెనీలకు అద్దెకివ్వడం సరికాదు వారు వాపోయారు.మన దేశంలో సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగా కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని ఆరోపించారు . కార్మికుల క్షేమం కోసం నాలుగు లేబర్ లను రద్దు చేయాలని వారు కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజుకు పెంచాలని సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు కార్మికులా కోడ్ లా వలన కనీస వేతనం, ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత, 8 గంటల పని దినం హక్కులు వంటి హామీలు రద్దు చేయాలన్నారు. ఈ 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. సమస్యల సాధనకు ఈనెల 26వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ ఊక్లా నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు గూగులోత్ రామ్ చందర్ నాయక్, మాస్ లైన్ ప్రజా పాంద మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మచారి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కందుదుల వీరన్న, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎట్టి నరసింహారావు,గుగులోత్ రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.

రైతు కార్మిక సంఘాల పిలుపు నల్ల చట్టాలు రద్దును కోరుతూ



జూలూరుపాడు, నవంబర్ 21 (ప్రజా జ్యోతి )

ఈ నేల నవంబర్ 26వ తారీఖున కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలంటూ అఖిల భారత రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు శుక్రవారం స్థానిక ఎల్లంకి గార్డెన్లో పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా నాయకులు పత్రిక ప్రకటన విడుదల చేశారు కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలను అధికారంలోకి తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 26వ తారీఖున కలెక్టరేట్ ధర్నాకు పిలుపునిస్తున్నామని పేర్కొన్నారు కేంద్ర పాలకులు కార్పొరేట్ కు ఊడిగం చేస్తూ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలకు గురి అవుతున్నారని రైతులు పండిస్తున్న పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు,వరికి మద్దతు ధర అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకుని ఆరు గ్యారెంటీలను అమలుపరిచి తీరాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ధర్మ,యాసా. నరేష్,ఏధుల పురం గోపాలరావు, జగదీష్,కనకరత్నం, షేక్ చాంద్ పాషా,ఎల్లంకి మధు,వల్లమళ్ల సామేలు, కల్తీ నరిసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో జరిగే సభను జయప్రదం చేయండి



ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:

టియంఆర్పిఎస్నవంబర్ 26న సూర్యపేటలో జరిగే ఎస్సి వర్గీకరణ విజయోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని టియంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ధర్మం గెలిచిన, ఎస్సి వర్గీకరణ సుధీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ విజయోత్సవకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి జిల్లా వ్యాప్తంగా అధిక సంఖ్యలో మాదిగ, మాదిగ ఉపకులాల కార్యకర్తలు, నేతలు, పాల్గొనాలని కోరారు.

# ముమ్మరంగా తెలుగుదేశం సభ్యత్వం

ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:

తెలుగుదేశం పార్టీ బలోపేతంలో భాగంగా 2024-26 సంవత్సరానికి మున్సిపల్ పరిధిలోని వార్డులలో ముమ్మరంగా సభ్యత్వ నమోదు కొనసాగుతుందని మహబూబాబాద్ పార్లమెంట్ ఆడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ పేర్కొన్నారు. శుక్రవారం పలు వార్డులలో సభ్యత్వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ మాట్లాడుతూ గతంలో ఉన్న సభ్యత్వాలను రెన్యూవల్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలో నూతన సభ్యత్యాలను పెంచడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యులు అందరు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ కోసం ప్రతి ఒకరు కష్టపడి పని చేయాలని, రానున్నకాలంలో తెలుగుదేశం పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని, మరల పూర్వ వైభవం దిశగా దూసుకోపోతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నా వారికి రూ. 5లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో సభ్యత్వం కార్యక్రమం జరుగుతుందని అందరు సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చాందావత్ రమేష్‌బాబు, మాటేలా రత్నాకర్, ప్రజలు పాల్గొన్నారు.



# పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఎస్సై కి ఘన సన్మానం



**బూర్గంపహాడ్,నవంబర్ 22 (ప్రజా జ్యోతి ):**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ రాజేష్‌ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా శాంతి భద్రతల విషయమై పాస్టర్స్ అసోసియేషన్ కు సహకరించాలని కోరారు. అనంతరం ఎస్సై రాజేష్ మాట్లాడుతూ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.అంతే కాకుండా డిసెంబర్ నెలలో జరగబోయే క్రిస్మస్ వేడుకలు క్రైస్తవులంతా ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పాస్టర్ సిహెచ్ జాన్సన్ ఉపాధ్యక్షులు జాన్ రాజ్, సెక్రటరీ మహేష్,ట్రెజరర్ కళ్యాణ్ కుమార్,జాయింట్ సెక్రెటరీ జాన్ మార్క్, బాబురావు,రాఘవులు, విశ్వాస రావు,ఎడమయ్య, పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

**భద్రాచలం టౌన్, నవంబర్ 22(ప్రజాజ్యోతి )**

భద్రాచలం న్యాయవాద కుటుంబ సభ్యులు నవంబర్ 24 నాడు ఆదివారం రాజుపేట నందుగల పాకాల దుర్గాప్రసాద్ ఎలైట్ గార్డెన్స్‌లో కార్తీక వన సమారాధన కు ఏర్పాటు చేసినట్లు బార్ అధ్యక్షులు కోట దేవదానం తెలిపారు . ప్రతి ఒక్క న్యాయవాద మిత్రులు కుటుంబ సమేతంగా విచ్చేసి కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా బార్ అసోషియేషన్ సభ్యులు అన్నారు . ఆదివారం కార్తీక మాస వనభోజనాలలో ఉదయం 8:30నుంచినుండి 9:30 వరకు అల్పాహారం 10 గంటలకు ఉసిరి చెట్టుకి పూజా కార్యక్రమం అనంతరం పరిచయ కార్యక్రమం మధ్యాహ్నం 12గంటల నుంచి 1:00వరకు అతిథులకు సన్మానం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండున్నర వరకు భోజనం కార్యక్రమం మూడు గంటలకు సాంస్కృతి కార్యక్రమాలు , గేమ్స్ నాలుగు గంటలకు టీ స్నాక్స్ తమ యొక్క కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

# సింహగర్జన ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

**జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్,దాసరి శేఖర్**



**భద్రాచలం టౌన్, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి )**

సింహగర్జన ఆత్మగౌరవ సభను జయప్రదం జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్,దాసరి శేఖర్ అన్నారు ఈ సందర్భంగా వారు సింహ గర్జన ఆత్మగౌరవ సభ పోస్టర్లు వేరువేరుగా ఆవిష్కరించారు.మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ఈసందర్భంగా మాట్లాడుతూ సింహగర్జన ఆత్మగౌరవ సభకు ఉద్యోగులు విద్యార్థులు, మహిళలు ప్రతి ఒక్కరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున పాల్గొనాలని మాలలంతా ఐక్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.మాలల సింహగర్జన మాల అనుబంద కులాలు జయప్రదం చేయాలని పిలిపియడం జరిగింది. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మాల మాదిగల మధ్య అగ్రకులాలు చిచ్చు పెడుతున్నారని, భారత రాజ్యాంగాన్ని రిజర్వేషన్లు దళితులకు అందకుండా చేయాలనే కుట్ర చేస్తున్నారని, చట్టాలు కాపాడాల్సిన సుప్రీంకోర్టు జడ్జిలు కూడా ఎస్సీ వర్గీకరణ తీర్పు దొడ్డిదారిని ఇచ్చారని 2004లో సుప్రీంకోర్టులో వర్గీకరణ చెల్లదని కొట్టివేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దేగల శివ అల్లాడి సత్యవతి, చినిగిరి సుజాత,సునీత,జ్యోతి రత్నకుమారి,భరణి,శిరీష,పల్లపు ఆదిలక్ష్మి,గడదేసి సుధా,సుహాసిని, హంస వేణి,దాసరి సుబ్బలక్ష్మి, నాగమణి, కుసుని మంజువాణి, సాయి,పరంజ్యోతి సైమాన్ సుందర్ రావు చిరంజీవి సీతారాములు శనిగిరి చిట్టిబాబు పాల్ రాజ్ శివ పవన్ ఏసురత్నం పాల్ రాజ్ రాము శివ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్వచ్ఛంద సేవకులు

**భద్రాచలం టౌన్, నవంబర్ 22(ప్రజాజ్యోతి )**



చర్ల మండలానికి చెందిన మడకం దీపక్ అనే బాలుడు గత రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీపక్ కుటుంబం చాలా నిరు పేదరికము కనీసం మూడు పూటలు తినడానికి కూడా తిండి లేని దీనస్థితిలో ఉన్నారు. ఆసుపత్రిలో చేరినప్పటి నుండి కనీసం ఒక పూట అన్నం తినడానికి కూడా తన దగ్గర ఆర్థిక స్తోమత కూడ లేని ఈ నిరుపేద రాలుని ఆమె స్థితిగతులను తెలుసుకొని శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆమెకు ఆర్థిక సహాయాన్ని డాక్టర్ లయన్ గోళ్ల భూపతిరావు మరియు జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ లకావత్ వెంకటేశ్వర్లు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి ముందు వరుసలో ఉంటామన్నారు. ఆ కుటుంబానికి మానవతవాదులు స్వచ్ఛంద సంస్థలు మానవతా దృక్పథంతో ఆమెను ఆదుకోవాలని వారు కోరినారు.

# నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**భద్రాచలం టౌన్, నవంబర్ 22(ప్రజాజ్యోతి )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎం ఎస్ పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భద్రాచలం మండల నూతన కమిటీ ని ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా సుదులవీరాస్వామి,మాదిగ,అధ్యక్షులుగా బొక్క వినేష్‌మాదిగ, ఉపాధ్యక్షులుగా కారుమంచి.సతీష్ మాదిగ,ప్రచారకర్యాధికారిగా పేరాల శోభన్ బాబు,కోశాఖాధికారీగా కనుకు శ్రీనివాస్ మాదిగ,గౌరవ సలహదారులుగా మురికిపూడి వీర్రాజు మాదిగ,మొత్తం 11 మందితో ఒక కొత్త కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ నిర్మాణంలో ఈసంపల్లి కృష్ణమాదిగ సభ అధ్యక్షులుగా ఉండి కమిటీ ని ప్రకటించరు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకులు బోయ జగన్నాథం మాదిగ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దెపంగి,ఎమ్మార్పీఎస్ రామయ్య మాదిగ,జిల్లా కమిటీ కన్వినర్ నల్లగట్ల వెంకన్న మాదిగ,సీనియర్ నాయకులు రావుల పల్లి ఈశ్వరయ్య మాదిగ,వొంగూరి రామ్మూర్తి మాదిగ,చింతల మోహనరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధిగా ఉన్నా అలవాలా రాజా ను సంఘం నుండి తొలిగించడం జరిగింది అని ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా నాయకులకు నష్టం కలిగించే పనులు చేయటం సంఘ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నందున్న అతనిని తొలిగించుటకు జిల్లా కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది అని అన్నారు.

# 26 న చలో కలెక్టరేట్ లో ధర్నాను జయప్రదం చేయండి

**సంయుక్త జిల్లా నాయకులు**



**ఆళ్ళపల్లి. నవంబర్22. ప్రజాజ్యోతి**

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరుతూ నవంబర్ 26న చలో కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా నాయకులు రేసు ఎల్లయ్య బట్టు సురేష్‌లు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలో రైతంగానికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను, కార్మిక హక్కులను హరించే విధంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని వారన్నారు. కేంద్రపాలకుల కార్పొరేట్ అనుకూలంగా ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొని నష్టపోతున్నారని ఆరోపించారు.రైతులు పండిస్తున్న అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిపారులు మేరకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చుకు 50% అదనంగా జోడించి అమలు చేయాలని వారు అన్నారు. ఇదే కాకుండా రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతున్న మోడీ ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 2024 2025 సంవత్సరానికి 5. 35% పెంచి వారికి క్వింటాకు 2300 మద్దతు ధరలను నిర్ణయించిందని దీనిపై రైతులు ఆవేదన చెందుతున్నారని పంటల పెట్టుబడులు ఖర్చుకు అదనంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని వారు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చే ముందు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చినాక రైతులందరికీ రుణమాఫీ చేయలేదని రైతులందరికీ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఈనెల నవంబర్ 26న దేశవ్యాప్తంగా నమ నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని నవంబర్ 26న ఈ నల్ల చట్టాలకు రద్దు చేయటం కోసం చలో కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చారు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్తిని సత్యం పరమ ఇమ్మాని యెలు, రేసు సురేందర్, సుభద్ర లక్ష్మణ్, కండె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.4లక్షల ఆర్థికసాయం

**భద్రాచలం, నవంబర్ 22 ప్రజాజ్యోతి :**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన నస్కా పురుగుమందుల సేల్స్ మేనేజర్ అనిల్ కుమార్ కుటుంబానికి పురుగుమందు కంపెనీ రీజనల్ మేనేజర్ వెంకట రెడ్డి శుక్రవారం రూ.4లక్షల ఆర్థికసాయం కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాస్కా కంపెనీలో సుదీర్ఘకాలంగా మార్కెటింగ్ అధికారిగా సేవలందిచారని గుర్తుచేశారు. ఆకస్మికంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అనిల్ కుమార్ మృతిచెందడం బాధాకరమని, కంపెనీ ఎప్పుడూ పని చేసే కార్మికులను గుర్తిస్తుందని, ఆ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారి సత్తిరాజు, సంస్థ ఉద్యోగులు రవి, పొలిశెట్టి రాజు పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యం ప్రభుత్వ ఉద్యోగం కైవసం చేసున్న గుగులోత్ సురేంధర్

## సేవాలాల్ సేన నాయకులుగుగులోత్ సురేంధర్ సన్మానం


**టేకులపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**



మండలంలోని ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో పుట్టిన మట్టిలోని మాణిక్యం, గిరిజన ఆణిముత్యం, నిరుపేద విద్యార్థి గుగులోత్ సక్రాం - సేవీరి దంపతుల చిన్న కుమారుడు గుగులోత్ సురేంధర్ జూనియర్ లెక్చరర్ ప్రభుత్వ ఉద్యోగం కైవసం చేసుకున్న అతను నిరుపేద గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచారు. టిఎస్ పిఎస్ సి ఇటీవల ప్రకటించిన జూనియర్ లెక్చర్ ఫలితాల్లో గణిత శాస్త్రం విభాగంలో ఉద్యోగ సాధించారు. శుక్రవారం ఉదయం టేకులపల్లి లోని గురువు అయినా టిఎస్టిటిఎఫ్ వ్యవస్థ అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ స్వగృహంలో కలిశారు.అనంతరం శాల్వ తో సన్మానించి స్వీట్స్ తినిపించారు. ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ విద్యా పేదరికాన్ని జయించి, ఉన్నత స్థాయికి ఎదగడానికి గొప్ప ఆయుధమని అన్నారు. కృషి, పట్టుదల,క్రమశిక్షణ,నిబద్ధత ఉంటే పేదరికాన్ని జయయించవచ్చని నిరూపించిన సురేందర్ నాయక్ అని అన్నారు.సురేందర్ విజయం, కమ్యూనిటీకి,మొత్తం సమాజానికి ప్రేరణ అని,అందరికి ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్,భద్రాద్రికొత్తగూడెంజిల్లాఅధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలం మంత్రి పొంగులేటి పర్యటన

**భద్రాచలం టౌన్, నవంబర్ 22, (ప్రజాజ్యోతి )**



రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివా స్ రెడ్డి కుటుంబ సమేతంగా నేడు ఉద యం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకోనున్నారు. ఏం సి కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి అనంతరం భద్రాచ లం అభివృద్ధి పై ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉన్నారు.

# మున్నూరు కాపు వన సమారాధనను జయప్రదం చేయండి



**ఇల్లందు, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**

ఈనెల 24న లలితాపురం వద్ద గల మామిడి తోటలో జరిగే మున్నూరు కాపు వనసమారాధనకు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మున్నూరు కాపు కుల సంఘ బాధ్యులు దిండిగల రాజేందర్, పింగళి నరేష్‌లు కోరారు. శుక్రవారం వనసమారాధన జరిగే మామిడి తోట వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా మున్నూరు కాపు ప్రముఖులు సైతం హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కులస్తులు పాలెపు ఆనంద్, కలవల సుధాకర్, పగడాల చందు, పెద్దినేని రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా ముదిగొండ రాంబాబు

**ములకలపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**



సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గా ముదిగొండ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో గురువారం జరిగిన సిపిఎం పార్టీ 9వ మండల మహాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా తిరిగి ముదిగొండ రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన మండల కార్యదర్శి వర్గం గౌరి నాగేశ్వరరావు,పోడియం వెంకటేశ్వర్లు, మాలోత్ రావుజా వూకంటి రవికుమార్, నిమ్మల మధు,పాయం అమల ఎన్నుకున్నారు. 22 మందితో నూతన మండల కమిటీ ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ముదిగొండరాంబాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. మండలంలో మిగిలిన ఉన్న పోడు సాగుదారులకు ప్రభుత్వం హక్కులు కల్పించే వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజలను సమీకరించి ఉద్యమాలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పై హక్కులు చట్టాల రక్షణకై మిలిటెంట్ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# నాణ్యతాప్రమాణాలకు లోబడి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలి

## జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్

**ములకలపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**

నాణ్యతాప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెలవాలని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షిద్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని రామచంద్రాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ఇన్చార్జ్, రైతులకు పలు సూచనలు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి రైతులు కోనుగులు కేంద్రాలకు ధాన్యం తేవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ వరుణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్, సంఘ సీఈవో శ్రీనివాస రావు, సంఘ డైరెక్టర్ గోపాలరావులు తదితరులు పాల్గొన్నారు.



# కెటీపీయస్ 7వ దశలోని ఆర్టిజన్స్ కు యూనిఫామ్ కుట్టుకూలి ఇవ్వాలి

★ చీఫ్ ఇంజనీర్ కు వినతి పత్రం ఇచ్చిన (హెచ్ 142) యూనియన్



**పాల్వంచ, నవంబర్ 22, (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు గారిని కలిసి వినతి పత్రం ఇచ్చారు,గత జులై నెలలో కేటీపీఎస్ ఏడవ దశ నందు పనిచేస్తున్న ఆర్టిజన్స్ కు యూనిఫామ్ క్లాత్ ను ఇచ్చారు. కానీ సంబంధిత కుట్టుకూలి ఇప్పటివరకు ఇవ్వలేదని మా యూనియన్ దృష్టికి వచ్చినట్టు రామారావు చెప్పారు. కావున త్వరలో ఆర్టిజన్స్ అందరికి యూనిఫామ్ కుట్టుకూలి ఇవ్వాలని అలాగే గత పది సంవత్సరాల నుండి ఓ& ఎం కార్మికులకు ఇస్తున్న యూనిఫాం కుట్టుకూలి రెండు జతలకు కేవలం 360 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని... ప్రస్తుతం మార్కెట్లో టైలర్స్ రెండు జతలకు 2000 రూపాయలు వసూలు చేస్తున్నారని కావున ఆర్టిజన్స్ కు ఓ& ఎం కార్మికులకు 2000 రూపాయలు యూనిఫామ్ కుట్టుకూలి కింద ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్ శ్రీనివాస చారి, డి సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, బాబురావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలినాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలి

### –జిల్లా సంయుక్త కిషోర్ మార్చ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు

**ములకలపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**



ఈ నెల 26న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిషన్ మార్చ జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు కల్లూరి కిషోర్, ముదిగొండ రాంబాబు, నరాటి రమేష్, పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల ఏర్పటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లే దేశ ప్రజలు రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులందరికీ పూర్తిగా పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు ఇచ్చి, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్స్ ని రద్దు చేసి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రక్షణ, రైల్వే, ఆరోగ్యం, విద్య, విద్యుత్, ప్రవేటికణకు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలన్నారు. రైతులకు వానాకాలం,యాసంగి పంటల ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలలో జమ చేసి, వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ఈ నెల 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతుగంటి లక్ష్మణ్, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, నకిరేకంటి నాగేశ్వరరావు, బైరు సాయిబాబు, వాకుండోతు వీరు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలంపాడులో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

**ములకలపల్లి, నవంబర్ 22, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎపిక కావడంతో శుక్రవారం అధికారులు, ఇందిరమ్మ కమిటీలతో కలసి సర్వే నిర్వహించారు. అర్హులైన వారిని గుర్తించి వివరాలను నమోదు చేసుకున్నారు. మండల ప్రత్యేకాధికారి రమేష్ , మండల రెవెన్యూ అధికారి గుడ్ల పుల్లారావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, హౌసింగ్ డీఈ సుబ్రహ్మణ్యం, హౌసింగ్ ఏఈ రాము, పవన్ కుమార్, పంచాయితీ కార్యదర్శి పవన్ కుమార్, ఇబ్రహీం ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

